# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 317 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 14 జులై 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఆరు హత్యల నిందితుడు

# రాజ్‌కుమార్ ఆత్మహత్య

### రంగారెడ్డి జిల్లా పెంజర్ల పొలాల్లో మృతదేహం

### స్థానికుల సమాచారంతో రాజ్‌కుమార్ గుర్తింపు

### మృతదేహం పక్క పాయిజన్ బాటిల్ లభ్యం

### శవం పక్కనే ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

### హత్యకు ముందు వీడియో కాల్ రికార్డు చేసిన హంతకుడు



**రంగారెడ్డి, జులై 13 (నమస్తే ఉదయం)**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన షాబాద్ ఆరు హత్యల కేసులో నరహంతకుడు రాజ్‌కుమార్ (29) మృతిచెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలోని ఓ వెంచర్‌లో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాజ్‌కుమార్‌గా నిర్ధారించారు. మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఓ బాలికను వేధించిన వ్యవహారంలో తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఉన్మాదిగా మారి నరమేధం సృష్టించాడు. తొలుత బాలిక తల్లి, నానమ్మలను కత్తిపోట్లతో కడతేర్చాడు. తర్వాత నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బాలికను గొంతుకోసి చంపేశాడు. అనంతరం ఇంటికెళ్లి భార్య, నిద్రిస్తున్న కన్న బిడ్డల గొంతుకోసి కర్కశంగా హతమార్చాడు. మొత్తం అరగంట వ్యవధిలో మూడు ప్రాంతాల్లో ముగ్గురు మహిళలు, ఓ బాలిక, ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారుల్ని కిరాతకంగా అంతమొందించాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు 14 ప్రత్యేక బృందాలతో ..మిగతా 2లో



### సింగరేణిని భ్రష్టు పట్టించిన

# బిఆర్ఎస్, కాంగ్రెస్

### అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది

### సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది

### వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్ తాడిచర్ల-2

**భద్రాద్రి కొత్తగూడెం జులై 13 (నమస్తే ఉదయం)**

సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అపడు బీఆర్ఎస్, ఇపడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుం టున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక కేటాయించిన ప్రధానికి ..మిగతా 2లో




# మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం

### ఎంపీలకు సూచించిన సీఎం

### రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

### పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

### పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం

**హైదరాబాద్, జులై 13 (నమస్తే ఉదయం)**

పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులు, అనుమతులు రావాల్సిన అంశాలను ఎంపీలకు వివరించి వాటి సాధనకు పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా హాజరయ్యారు.

మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు : రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీలకు రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్ర సహకారం అవసరమని, ఆర్ఆర్ఆర్‌కు భూసేకరణ కొలిక్కి వచ్చిందని, కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ఆర్ఆర్ఆర్ పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్‌కు ఐఐఎం వచ్చేలా బీజేపీ ఎంపీలు చొరవ చూపాలని, మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు.

ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవు : తుమ్మిడిహెట్టి, పోర్ట్ కనెక్టివిటీ రోడ్డుకు అనుమతులు సాధించాలని, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. కేంద్రం సహకరిస్తే ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. గోదావరి, కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందిని, 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చని వెల్లడించారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలి : పలు జాతీయ రహదారులకు అనుమతులు, నిధులు, ఇతర అనుమతుల సాధనలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ శాఖల వారీగా ఎంపీ అందజేసే అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయనే సమాచారాన్ని సిద్ధం చేసి ఎంపీలకు ఇప్పటికే అందజేశారు. వాటిపై ఇప్పటికే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్లి అనేకసార్లు విజ్ఞప్తి చేసినందున అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలని ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

## పోలవరం, బనకచర్లపై పిటిషన్..

# తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ


### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ పిటిషన్

### పోలవరం, కృష్ణా జలాల వినియోగం, బనకచర్ల అంశాలపై దాఖలైన వ్యాజ్యం

### ఏపీ చేపడుతున్న పనులపై స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోరిన తెలంగాణ

### పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలున్నాయన్న ధర్మాసనం

### వాటిని సరిదిద్దకముందే ఏపీకి నోటీసులు జారీ చేయడం కుదరదని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, జులై 13 (నమస్తే ఉదయం)**

అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ..మిగతా 2లో

# సుప్రీం సాక్షిగా బయటపడ్డ రేవంత్ వైఫల్యం

### బనకచర్లపై పిటిషన్ అంతా తప్పులతడక

### గురువు చంద్రబాబు కోసమే డ్రామాలు.. మరోమారు మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**సంగారెడ్డి, న్యూఢిల్లీ, జులై 13 (నమస్తే ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు సుప్రీంకోర్టు సాక్షిగా బయటపడ్డాయని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మొదటి నుంచి రాజకీయ కాంక్ష తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ధ్వజమెత్తారు. తన రాజకీయ గురువు చంద్రబాబు కి గురుప్రదక్షిణ చెల్లించుకునేందుకే సీఎం రేవంత్ ఆరాటపడుతున్నారని విమర్శించారు. గోదావరి, నల్లమల కేసులో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి మొట్టికాయలు వేసిందని, కావాలనే లోపాలతో కూడిన కేసును వేయడం వల్లే ఈ కేసు నిలువదని ఉన్నత న్యాయమూర్తులు చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేస్తున్నట్లు చూపించుకోవడానికి కేవలం బ్యాక్ డేట్ ఉత్తరాలు రాసిందని ఎద్దేవా చేశారు. గోదావరి బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మొదటి నుంచి బీఆర్ఎస్ మొత్తుకుంటూనే ఉందని హరీష్ రావు తెలిపారు. చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కు అయ్యారని చెప్పడానికి ఇంకేం ఆధారాలు కావాలి? 'నువ్వు కొట్టినట్టు చెయ్.. నేను తిట్టినట్టు చేస్తా' అన్నట్లుగా రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు. రేవంత్ కేవలం ఉద్యమ ద్రోహినే కాదు, తెలంగాణకు జలద్రోహిగా కూడా మారిపోయారు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై సమావేశానికి వెళ్లనని చెప్పిన రేవంత్, ఆ తర్వాత దొంగచాటుగా వెళ్లారని ఆరోపించారు. పైగా ..మిగతా 2లో





### సింగరేణి అధికారుల సమస్యలపై

# సత్వర నిర్ణయం

### సింగరేణి యాజమాన్యానికి భట్టి విక్రమార్క ఆదేశాలు

**హైదరాబాద్, జులై 13 (నమస్తే ఉదయం)**

సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ..మిగతా 2లో



### అయోధ్య విరాళాల చోరీ కేసు

# దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 13 (నమస్తే ఉదయం)**

అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన వేళ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ కేసులో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ చోరీపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని అత్యున్నత న్యాయస్థానంలో పలు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. వీటిని విచారణకు స్వీకరించిన సుప్రీం ధర్మాసనం.. పిటిషన్లపై స్పందించాలని కేంద్రంతో పాటు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఆలయ నిర్వహణను ..మిగతా 2లో

# ఆరు హత్యల నిందితుడు

# రాజ్‌కుమార్ ఆత్మహత్య

**మొదటి పేజీ తరువాయి...**

గాలింపు చేపట్టారు. హైదరాబాద్–బెంగళూరు హైవేల్లోని హోటళ్లు, లాడ్జీలు, దాబాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడి కుటుంబసభ్యులు, సన్నిహితులను ప్రశ్నించారు. ఈ క్రమంలో సోమవారం పెంజర్లలో రాజ్‌కుమార్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతికి ముందు రాజ్‌కుమార్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. మృతదేహం పక్కన ఉన్న అతడి మొబైల్ ఫోన్‌లో ఈ వీడియోను గుర్తించినట్లు ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. రాజ్‌కుమార్‌కు బెట్టింగ్ అలవాటు ఉందని.. దీనికోసం 16 సిమ్‌లు వినియోగించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా అప్పుల బాధతో జీవితంపై విరక్తి కలిగిందని.. ఓ అమ్మాయిని నమ్మి చాలా మోసపోయానని సెల్ఫీ వీడియోలో రాజ్‌కుమార్ పేర్కొన్నాడు. 2.26 సెకన్ల నిడివి గల ఈ వీడియోను మీడియా ప్రతినిధులకు సీపీ చూపించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బాలిక సహా ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ కేసు హంతకుడు రాజ్‌కుమార్ మృతదేహం అతని మేనమామ ఊరు కొత్తూరు మండలం పంజర్లలో లభ్యమైనట్లు చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు సమీపంలోని ఓ వెంచర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మృతదేహం రాజ్‌కుమార్‌దేనని డీసీపీ ధ్రువీకరించారు. రాజ్‌కుమార్ పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని డీసీపీ పేర్కొన్నారు. ఘటనాస్థలిలో పాయిజన్ బాటిల్ లభ్యమైందని తెలిపారు. ఆ ఆధారాలను సేకరించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. కాగా, షాబాద్‌లో జరిగిన ఆరుగురి హత్యల ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడి కోసం

పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఈరోజు అతడి మృతదేహం లభ్యమైంది.

సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్‌కు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 12న పోక్సో కేసులో కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో అతడు కోర్టులో చేసిన వాదనలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బెయిల్ విచారణ సందర్భంగా.. తనపై నమోదైన పోక్సో కేసు తప్పుడు కేసు అని రాజ్‌కుమార్ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. బాధిత బాలిక తండ్రి తన వద్ద అప్పు చేశాడని, ఆ డబ్బులు తిరిగి అడిగినందుకే తనపై కేసు పెట్టారని వాదించాడు. ఫిర్యాదు చేసిన రోజు తాను అక్కడే లేనని, ఆ సమయంలో భార్యతో కలిసి ఆస్పత్రికి వెళ్లినట్లు కోర్టులో తెలిపాడు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. మైనర్ బాలికకు సంబంధించిన కేసు నమోదైన తర్వాత రాజ్‌కుమార్ కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయి. ఈ వ్యవహారం తర్వాత అతడి భార్య సరిత విడాకులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఇదే విషయంపై రాజ్‌కుమార్ తీవ్ర ఆగ్రహానికి గురై, పలుమార్లు సరితను చంపేస్తానని బెదిరించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం.. హత్యలకు ముందు రాజ్‌కుమార్ సాధారణంగానే వ్యవహరించినట్లు గుర్తించారు. ఘటనకు కొన్ని గంటల ముందు తన కుమారుడితో కలిసి బయటకు వెళ్లి ఆడించడంతో పాటు హెయిర్ కటింగ్ కూడా చేయించినట్లు సమాచారం. అదే రోజు ఉత్సాహంగా ఇంటికి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



### సింగరేణిని భ్రష్టు పట్టించిన

## బీఆర్ఎస్, కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి...**

కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. వటరీదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్ తాడిచర్ల–2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం పక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్కు కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్–8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయాలు, సింగరేణిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడమే సంస్థ పరిస్థితి దిగజారడానికి దారితీసిందని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. సింగరేణి నుంచి తీసుకున్న బొగ్గు, విద్యుత్ బకాయిలను చెల్లించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.24 వేల కోట్ల అప్పు మిగిల్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 49 శాతం వాటా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి అభివృద్ధి కోసం కేంద్రాన్ని సమర్థవంతంగా సంప్రదించలేదని, ఈ రెండు పార్టీలు సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు.

### అయోధ్య విరాళాల చోరీ కేసు

## దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని సుప్రీం ఆదేశం

**మొదటి పేజీ తరువాయి...**

చూస్తోన్న శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు కూడా నోటీసులు ఇచ్చింది. సిట్‌లో భాగమైన సభ్యుల వివరాలను కూడా నివేదికలో ప్రస్తావించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తన ఆదేశాల్లో పేర్కొంది. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్‌ను సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని కోర్టుకు వెల్లడించారు. ఆ నివేదిక ప్రతిని తమకు కూడా ఇవ్వాలని పిటిషనర్లు కోరగా.. ఆ అభ్యర్థనకు వ్యతిరేకంగా మెహతా వాదించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. మీకు చట్టం తెలుసు. ఎలాగైనా వారు ఆ రిపోర్ట్‌ను చూస్తారని స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జులై 20వ తేదీకి వాయిదా వేసింది. అయోధ్య రామాలయ విరాళాల చోరీ వ్యవహారంపై తీవ్ర విమర్శలు రావడంతో యూపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దర్యాప్తులో భాగంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లెక్కింపు సమయంలో పర్యవేక్షణ లోపాలను సిట్ గుర్తించింది. అనంతరం పలు అరెస్టులు చోటుచేసుకున్నాయి. ఆ నేపథ్యంలోనే శ్రీరామ జన్మభూమి ట్రస్టు ప్రధాన కార్యదర్శి పదవికి చంపత్ రాయ్ రాజీనామా చేశారు. అయితే, తనపై వస్తోన్న ఆరోపణలు నిరాధారమని ఆయన పేర్కొన్నారు.



మై హోమ్ అవుతారు వద్ద ఆర్ఓబి పనులను పరిశీలిస్తున్న ట్రాఫిక్ జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తో పాటు ట్రాఫిక్ అధికారులు..

### మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద

## అండర్‌పాస్ పనుల పరిశీలన

**ట్రాఫిక్ సమస్యలపై దృష్టి పెట్టాలి: సైబరాబాద్ జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**రైల్వే ఓవర్ బ్రిడ్జి (=ూదీ) వద్ద నిత్యం నరకం.. మరో ప్రత్యామ్నాయ మార్గం చూపాలని వాహనదారుల విజ్ఞప్తి!**

**శేరిలింగంపల్లి : జూలై 13, ( నమస్తే ఉదయం)**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్రీ లెఫ్ట్ టర్న్ అండర్‌పాస్ పనులను ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని వాటి వల్ల స్థానికంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను ఆయన సమీక్షించారు. పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సాఫీగా సాగేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్‌ను సురక్షితంగా మళ్లించేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలను వెంటనే ఏర్పాటు చేయాలని జాయింట్ సీపీ అధికారులకు సూచించారు. డైవర్షన్లను నేరుగా అమలు చేయకుండా, ముందుగా ట్రయల్ రన్ నిర్వహించాలని అందులో వచ్చే లోపాలను గుర్తించి సరిదిద్దిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు, నిర్మాణ సంస్థలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి ప్రజల ఇబ్బందులను తగ్గించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ 1ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ టి. హనుమత్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ ఓబీ వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్!**

ఒకవైపు అధికారులు పనులను వేగవంతం చేస్తున్నా.. మరోవైపు స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ కష్టాలు వర్ణనాతీతంగా మారాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వన్‌వే మార్గం ఉన్న ఈ బ్రిడ్జిపై ఒకవైపు వాహనాలు ఆపితే, మరోవైపు కేవలం రెండు నిమిషాల్లోనే వందలాది వాహనాలు నిలిచిపోతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇరువైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతోంది. ముఖ్యంగా మియాపూర్, చందానగర్, కొండాపూర్, హఫీజ్‌పేట్, గచ్చిబౌలి, కొత్తగూడ పరిసర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే ఐటీ ఉద్యోగులు గంటల తరబడి నరకం చూస్తున్నారు.

**రైల్వే అధికారులతో చర్చించి మరో మార్గం తెరవాలి!**

ఈ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే ఉన్నతాధికారులు స్పందించాలి. రైల్వే అధికారులతో ప్రత్యేకంగా మంతనాలు జరిపి, ఇక్కడ మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు, ఐటీ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. అలాగే నిత్యం ఎండ, వాన అనక రోడ్డుపై నిలబడి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసుల కోసం ఇక్కడ సరైన ట్రాఫిక్ సెల్టర్ ఏర్పాటు చేయాలని కూడా వాహనదారులు కోరుతున్నారు.



## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఏఎంసీ వైస్ చెర్మన్ సాదుల పవన్ కుమార్**

**నంగునూరు జులై 13(నమస్తే ఉదయం)**

నంగునూర్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా,పారదర్శకంగా పూర్తి చేయాలని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను అత్యంత కచ్చితత్వంతో పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సాదుల పవన్ కుమార్, నంగునూరు మండల కేంద్రంలో పర్యటించి, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ఎలా జరుగుతోందో క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరును కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), సిబ్బందితో మాట్లాడి ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నితీష్, జీపీఓ దేవరాజు,ఎఫ్ ఏ నరసింగరావు, బిఎల్ఓలురాజమల్లవ్వ,విమల,లక్ష్మి, లక్ష్మి, రేణుకా, జహీర్, స్వప్న,సుజాత,లావణ్య, బిల్ కలెక్టర్ అశోక్ కుమార్, లవన్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల సమస్యలపై సత్వర నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల వేతన సవరణ, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ అమలుకు సంబంధించి అధికార సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్గత్యేక చొరవతో తాడిచర్ల–2 బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడంలో భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు సంబంధించిన వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు. విజ్ఞప్తులపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఉదయం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ ,గౌతమ్ పోట్రుతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇంధన భద్రతను అందించడంలో సింగరేణి కార్మికులు, అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల విజ్ఞప్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఈ దిశగా అధికార సంఘం నాయకులు కూడా అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.సింగరేణి సుస్థిర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను వివరించామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడంపై వారు ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తూ, సంస్థ పురోగతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

### పోలవరం, బనకచర్లపై పిటిషన్..

## తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**మొదటి పేజీ తరువాయి...**

ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరఫు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

## సుప్రీం సాక్షిగా బయటపడ్డ రేవంత్ వైఫల్యం

**మొదటి పేజీ తరువాయి...**

చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తుడైన, తెలంగాణ ద్రోహి అయిన ఆదిత్యనాథ్ దాస్‌ను కమిటీలో ఎలా నియమిస్తారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి జల వనరులపై అవగాహన తక్కువ, ఆవేశం ఎక్కువ అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. గోదావరి నల్లమల సాగర్‌పై ఆంధ్రప్రదేశ్ టెండర్లను 11 డిసెంబర్ 2025 నాడే పూర్తి చేసిందని, దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం 16 డిసెంబర్ 2025న రిట్ పిటిషన్ వేసిందని హరీష్ రావు గుర్తుచేశారు. అది డిస్మిస్ అయిన తర్వాత గత 7 నెలలుగా ఈ ప్రభుత్వం ఏం చేస్తూ తమాషాలు చేస్తోందని ప్రశ్నించారు. నిన్న మొన్నటి వరకు రివ్యూలు చేయాల్సిన పాలకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో ముగ్గురు సీఎంల అజెండా ఏంటో రేవంత్ రెడ్డి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 'ఎన్ఓసీ' పేరిట తెలంగాణ ప్రయోజనాలను రేవంత్ ఏపీకి అమ్ముకుంటున్నారని, దీనిపై అసెంబ్లీని సమావేశపరిచి చర్చ జరపాలని, దొంగచాటుగా వ్యవహారాలు నడిపితే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బనకచర్ల విషయంలో రేవంత్ తీరు అనుమానాస్పదంగా ఉందని, అందుకే ఇవాళ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ సమావేశానికి వెళ్లలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రశ్నించడం వల్లే ప్రభుత్వం దిగివచ్చి దేవాదుల మోటర్లను ఆన్ చేసిందని హరీష్ రావు స్పష్టం చేశారు. అయితే అక్కడ కూడా 2500 క్యూసెక్కుల నీటిని ఎత్తాల్సి ఉండగా, కేవలం 6 మోటర్లను మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. సమ్మక్క బ్యారేజీలో నీరు నిల్వ చేసుకుంటే పంపింగ్ చేసుకోవచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చాలా ముద్దుగా చెబుతున్నారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసలు ఆ సమ్మక్క బ్యారేజీని నిర్మించింది ఎవరో భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని, కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను వాడుకోవడం కూడా చేతకాక కాంగ్రెస్ నేతలు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

# ఈ నెల15 వ తేదీ బుధవారం కొత్తకోట పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

### ప్రభుత్వ పాఠశాల ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**కొత్తకోట, జూలై 13(నమస్తే ఉదయం)**





ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రారంభించేందుకు ఈ నెల 15వ తేదీ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తకోట పట్టణానికి రానున్నారు. సోమవారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులతో కలిసి పాఠశాల భవనాన్ని, జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అనంతరం హెలి ప్యాడ్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ తో కలిసి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తూ, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దనే పెట్టుకుని, గత ప్రభుత్వంలో విధ్వంసమైన విద్యా శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నారు.అందులో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తూ, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని, ఏఐ కోర్సులు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమెజాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు.సాంకేతిక నైపుణ్యాలు అలవడేలా డిజిటల్ లెర్నింగ్, మరియు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.రాష్ట్రంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారు.మన నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ కల్లా స్కూల్ నిర్మాణం పూర్తయి, క్లాసెస్ ప్రారంభమవుతాయన్నారు.గత ప్రభుత్వం విద్యాశాఖను పట్టించుకోలేదు, గత ప్రభుత్వంలో..ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి.కొత్తకోట పట్టణంలో బాలికల పాఠశాల ఎంతో అధ్వాన పరిస్థితిల్లో ఉండేది, కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండేవి, అవి కూడా పెచ్చులు వుడుతుండే.. చెట్ల కింద విద్యార్థులు చదువుకునే పరిస్థితులు ఉండే, మూత్రశాలలు సైతం లేవు.ఆ పరిస్థితులు చూసి, ఆనాడు స్కూల్ నిర్మిస్తామని మాటిచ్చామ న్నారు.ఇచ్చిన మాట మేరకు.. సి ఎస్ ఆర్ నిధులు , కొందరి దాతల సహకారంతో గర్ల్స్ హై స్కూల్ భవనాన్ని నిర్మించాం, ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించుకోబోతున్నాం. స్కూల్ కు సంబంధించిన చిన్న కార్యక్రమానికి ఆహ్వానమిస్తే, ఆహ్వానానికి స్పందించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారంటే, ముఖ్యమంత్రి గారు విద్యాకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఎల్లుండి బుధవారం 15వ తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11:30 అమర్ రాజా రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు, అక్కడి నుండి బై రోడ్డు ద్వారా కొత్తకోట కు మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుని, బాలికల పాఠశాల ను ప్రారంభిస్తారు.ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, పాఠశాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ముఖ్యమంత్రి మమేకమవుతారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.


# రెసొనెన్స్ కళాశాలపై చర్యలకు జంకుతున్న అధికారులు







రెసొనెన్స్ కళాశాల భవనం కింద వ్యాపారసముదయాలు



అసంపూర్తిగా ఉన్న కళాశాల లోపల దృశ్యం

### బోర్డు లేదు,అసంపూర్తిగా బిల్డింగ్ పనులు

### గుట్టుచప్పుడు కాకుండా కళాశాల నిర్వహణ

### తల్లిదండ్రులకు కుచ్చుటోపీ పెడుతున్న రెసొనెన్స్ యాజమాన్యం

### చరవాణీకి స్పందించని డిఐఈవో

### జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు

**రాజేంద్రనగర్ జూలై 13(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రెసొనెన్స్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రుల విద్యార్థులకు కుచ్చుటోపి పెడుతున్న యాజమాన్యం. ఈ కళాశాలకు బిల్డింగ్ అనుమతులే కాదు కదా విద్యాశాఖ ఇంటర్ బోర్డ్ నుండి కూడా ఎలాంటి సరైన అనుమతులు లేకుండానే లక్షల్లో ఫీజులు దండుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలోనే పాఠ్యపుస్తకలను విక్రయిస్తున్నారు.ఈ కళాశాలపై విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యాశాఖకు ఫిర్యాదు చేసిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు.జిల్లా డిఐఈఓ కు ఫిర్యాదు చేసేందుకు చేరవాణిలో సంప్రదించగా ఫోన్ ఎత్తి సమాధానం చెప్పిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు.రెసొనెన్స్ కళాశాల యాజమాన్యంతో డిఐఈఓ కుమ్మక్కు అయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ లక్షల్లో ఫీజులు దోచుకుంటూన్నారని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదులకు స్పందించకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాల్లో చెలగాటమాడుతున్న డిఐఈఓపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన











### రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధుల మంజూరు.

### ప్రాజెక్టులు పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు.

### రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

### జోగులాంబ గద్వాల జిల్లాలో రూ. 339 కోట్ల నిధులతో హామ్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.

### పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర ప్రజాప్రతినిధులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం):**

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం ధరూర్ మండల కేంద్రంలో జోగులాంబ జిల్లా వ్యాప్తంగా వివిధ రహదారుల విస్తరణ, మరమ్మత్తుల నిర్మాణానికి రూ.339.39 కోట్ల నిధులతో చేపట్టిన హామ్ రోడ్ల పనులకు మంత్రి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సమీపంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాక 3.18 కోట్ల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నమన్నారు. గృహ జ్యోతి పథకంతో నెలకు అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారికి పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. మహిళలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంతో మహిళా సంఘాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 25 వేల కోట్లకు పైగా నిధులను మంజూరు చేయడం గర్వకారణమన్నారు. గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచడం ద్వారా కరువు పరిస్థితుల్లోనూ తాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించడం జరుగుతుందన్నారు. గట్టు ఎత్తిపోతల పథకాన్ని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. మహిళా, రైతు, యువజన సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రోడ్లకు మహర్దశ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం హామ్ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసిందన్నారు. గతంలోనూ మంత్రి జూపల్లి సహకారంతో గద్వాల నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ రహదారుల నిర్మాణానికి రూ .40 కోట్ల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లాలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. గద్వాల నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఇటీవల ముఖ్యమంత్రి గుడ్డెందొడ్డి రిజర్వాయర్ ను సందర్శించి దాని సామర్థ్యాన్ని 15 టిఎంసిలకు పెంచేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అంతకుముందు ధరూర్ కు చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, డిఈ భాస్కర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల కాంగ్రెస్‌లో మరోసారి బహిర్గతమైన వర్గపోరు

### మంత్రి పర్యటనలో చెలరేగిన వివాదం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం):**



కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రోడ్డుకెక్కాయి. సోమవారం ధరూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రుల అధికారిక పర్యటన సందర్భంగా నేతల మధ్య వివాదం చోటుచేసుకుంది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించిన అధికారిక శిలాఫలకంపై ఎ+హా+ఐజఖీూ చైర్‌పర్సన్ సరిత పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం పదవిలో ఉన్న తమకు కనీస గౌరవం ఇవ్వకుండా, ఉద్దేశపూర్వకంగానే పేరును పెట్టడంలేదని ఆమె వర్గీయులు ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రోడ్డుకెక్కాయి. సోమవారం ధరూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారిక పర్యటన పురస్కరించుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించిన అధికారిక శిలాఫలకంపై ఎ+హా+ఐజఖీూ చైర్‌పర్సన్ సరిత పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం పదవిలో ఉన్న తమకు కనీస గౌరవం ఇవ్వకుండా, ఉద్దేశపూర్వకంగానే పేరును మినహాయించారని సరిత అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, స్థానిక నాయకులు ప్రోటోకాల్‌ను పూర్తిగా పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆమె కార్యక్రమాన్ని మధ్యలోనే బహిష్కరించి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఇటీవల ర్యాలంపాడు అర్ అండ్ అర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎ+హా+ఐజఖీూ చైర్ పర్సన్ సరిత పేరు లేకపోవడంతో పార్టీలోని కొందరు కావాలనే గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆమె వర్గీయులు ఆరోపిస్తున్నారు. మంత్రి పర్యటన వేళ కాంగ్రెస్ పార్టీలోని ఈ వర్గపోరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగ అధికారిక కార్యక్రమాలల్లో నామినేటెడ్ చైర్మన్ ల పేర్లు శిలాఫలకపై పెట్టకూడదని జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. కార్యక్రమం అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు సరిత తిరుపతయ్య నివాసానికి వెళ్లి ఆమెతో మాట్లాడినట్లు సమాచారం.

## ఉపముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం)**



ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 14న వివిధ విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం సమీపంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ గురించి స్థానిక బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడారు. గ్రామంలోని యువత, బిఎల్ఎలు, వాలంటీర్ల సహకారం తీసుకొని ఎన్నుమరేషన్ ఫారాలను పూరించాలన్నారు. ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ ఝాన్సీ రాణి, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, గ్రామ సర్పంచ్ భగవంతు, విద్యుత్ శాఖ అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వి ఓ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించండి, కనీస వేతనం 26000 ఇవ్వాలి.సి ఐ టి యు డిమాండ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం)**




ఐకెపి వివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి,కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ,వీవీ నరసింహ డిమాండ్ చేశారు.తెలంగాణ ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఐకెపి వివోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శించారు. ఐకెపి వివోఏలకు నెలకు 20వేల రూపాయల వేతనం ఇస్తామని, అదనపు పని భారాలను తగ్గిస్తామని,గ్రామ సంఘాలకు ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పిస్తామని వంటి అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేసిన దశల వారి ఆందోళన పోరాటాల వల్ల ప్రభుత్వం,సెర్ప్ సీఈవో లు సైతం అదనపు పని భారాలు తగ్గిస్తామని, గ్రేడింగ్ పోకుండా చూస్తామని, వి ఓ ఏ లపై వేధింపులు అరికడతామని హామీ ఇచ్చారని,కానీ ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, జీవోలు సవరించి కొత్త కొత్త యాప్ ల ద్వారా పని భారాన్ని పెంచుతున్నారని విమర్శించారు. వి ఓ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం 26 000, ఇతర హామీల అమలు కు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నిరవధిక పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకేపీ వి ఓ ఏ సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మప్ప, మండల కార్యదర్శి బిసమ్మ, వి ఓ ఏ లు తులసి, కళావతమ్మ రేణుక, సౌమ్య, లక్ష్మన్న, తిమ్మప్ప, సుధాకర్ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ధన్యవాదాలతో సంఘాల తిమ్మప్ప ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం (సి ఐ టి యు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా

## ఉలిగేపల్లిలో హత్య కేసును ఛేదించిన గద్వాల పోలీసులు

### నిందితుడి అరెస్ట్, రిమాండ్ తరలింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 14(నమస్తే ఉదయం)**

ఈనెల 9వ తేదీన మల్దకల్ మండలం ఉల్లిగేపల్లి గ్రామంలో జరిగిన బోయ మహేష్(24) హత్య కేసులో సోమవారం గద్వాల పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల సీఐ టి.శ్రీను తెలిపారు.వివరాలిలా ఉన్నాయిమల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన బోయ మహేష్ (24) ఈనెల 9వ తేదిన గ్రామ శివారులో తమ వ్యవసాయ పొలం వద్ద అనుమానస్పదంగా మృతి చెందాడు. మల్దకల్ పోలీసులు హత్య కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా మహేష్ ఎవరెవరితో కాంటాక్ట్స్, హత్య చేయడానికి గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా మహేష్ నేతివానిపల్లి గ్రామానికి చెందిన లలిత అనే యువతి ఇద్దరు ప్రేమించుకుంటున్నారని, మహేష్ తో పెళ్లి చేసేందుకు లలిత కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు. లలితకు పెళ్లి సంబంధాలు వస్తున్న మహేష్ కారణంగా రద్దవుతూ వస్తున్నాయని లలిత అన్న బోయ వీరేష్ భావించాడు. గతంలో పెద్ద అక్క మరొక్కరిని ప్రేమించి పెళ్లి చేసుకుని వెళ్ళిపోవడంతో. వీరేష్ హత్యకు పథకం రచించాడు. ఈ క్రమంలో ఈనెల 9వ తేదిన తెల్లవారుజామున ఉలిగేపల్లిలోని వ్యవసాయ పొలం వద్ద మంచంపై నిద్రిస్తున్న మహేష్ తలపై గొడ్డలితో నరికి చంపి, అక్కడ నుంచి పరారయ్యాడు. అనంతరం నిందితుడు రక్తపు బట్టలను, గొడ్డలిని ర్యాలంపాడు రిజర్వాయర్ లో పడవేసి, అనుమానం రాకుండా అందరితో తిరిగాడు. గద్వాల సీఐ టి.శ్రీను పర్యవేక్షణలో మల్దకల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం గద్వాల రైల్వే స్టేషన్ సమీపంలో మేళచెర్వు చౌరస్తా వద్ద బోయ వీరేష్ ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే ఈ హత్య చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడి నుంచి రెండు మొబైల్స్, హత్యకు వినియోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు సీఐ టీ.శ్రీను తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేధించిన నిందితుడిని పట్టుకున్న గద్వాల సీఐ టి.శ్రీను, మల్దకల్ పోలీస్ సిబ్బంది జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.

# ఈ నెల15 వ తేదీ బుధవారం కొత్తకోట పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

### ప్రభుత్వ పాఠశాల ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**కొత్తకోట, జూలై 13(నమస్తే ఉదయం)**

ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రారంభించేందుకు ఈ నెల 15వ తేదీ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తకోట పట్టణానికి రానున్నారు. సోమవారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులతో కలిసి పాఠశాల భవనాన్ని, జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అనంతరం హెలి ప్యాడ్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ తో కలిసి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తూ, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దనే పెట్టుకుని, గత ప్రభుత్వంలో విధ్వంసమైన విద్యా శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నారు.అందులో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తూ, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని, ఏఐ కోర్సులు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమెజాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు.సాంకేతిక నైపుణ్యాలు అలవడేలా డిజిటల్ లెర్నింగ్, మరియు ప్రత్యేక





శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.రాష్ట్రంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారు.మన నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ కల్లా స్కూల్ నిర్మాణం పూర్తయి, క్లాసెస్ ప్రారంభమవుతాయన్నారు.గత ప్రభుత్వం విద్యాశాఖను పట్టించుకోలేదు, గత ప్రభుత్వంలో..ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి.కొత్తకోట పట్టణంలో బాలికల పాఠశాల ఎంతో అధ్వాన పరిస్థితిల్లో ఉండేది, కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండేవి, అవి కూడా పెచ్చులు వుడుతుండే.. చెట్ల కింద విద్యార్థులు చదువుకునే పరిస్థితులు ఉండే, మూత్రశాలలు సైతం లేవు.ఆ పరిస్థితులు చూసి, ఆనాడు స్కూల్ నిర్మిస్తామని మాటిచ్చామ న్నారు.ఇచ్చిన మాట మేరకు.. సి ఎస్ ఆర్ నిధులు , కొందరి దాతల సహకారంతో గర్ల్స్ హై స్కూల్ భవనాన్ని నిర్మించాం, ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించుకోబోతున్నాం. స్కూల్ కు సంబంధించిన చిన్న కార్యక్రమానికి ఆహ్వానమిస్తే, ఆహ్వానానికి స్పందించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారంటే, ముఖ్యమంత్రి గారు విద్యాకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఎల్లుండి బుధవారం 15వ తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11:30 అమర్ రాజా రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు, అక్కడి నుండి బై రోడ్డు ద్వారా కొత్తకొట కు మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుని, బాలికల పాఠశాల ను ప్రారంభిస్తారు.ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, పాఠశాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ముఖ్యమంత్రి మమేకమవుతారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# రెసొనెన్స్ కళాశాలపై చర్యలకు జంకుతున్న అధికారులు







రెసొనెన్స్ కళాశాల భవనం కింద వ్యాపారసముదయాలు



అసంపూర్తిగా ఉన్న కళాశాల లోపల దృశ్యం

### బోర్డు లేదు,అసంపూర్తిగా బిల్డింగ్ పనులు

### గుట్టుచప్పుడు కాకుండా కళాశాల నిర్వహణ

### తల్లిదండ్రులకు కుచ్చుటోపీ పెడుతున్న రెసొనెన్స్ యాజమాన్యం

### చరవాణీకి స్పందించని డిఐఈవో

### జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు

**రాజేంద్రనగర్ జూలై 13(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రెసొనెన్స్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రుల విద్యార్థులకు కుచ్చుటోపి పెడుతున్న యాజమాన్యం. ఈ కళాశాలకు బిల్డింగ్ అనుమతులే కాదు కదా విద్యాశాఖ ఇంటర్ బోర్డ్ నుండి కూడా ఎలాంటి సరైన అనుమతులు లేకుండానే లక్షల్లో ఫీజులు దండుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలోనే పాఠ్యపుస్తకలను విక్రయిస్తూన్నారు.ఈ కళాశాలపై విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యాశాఖకు ఫిర్యాదు చేసిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు.జిల్లా డిఐఇఓ కు ఫిర్యాదు చేసేందుకు చేరవాణిలో సంప్రదించగా ఫోన్ ఎత్తి సమాధానం చెప్పిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు.రెసోనెన్స్ కళాశాల యాజమాన్యంతో డిఐఈఓ కుమ్మక్కు అయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ లక్షల్లో ఫీజులు దోచుకుంటూన్నారని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదులకు స్పందించకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాల్లో చెలగాటమాడుతున్న డిఐఈఓపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన











### రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధుల మంజూరు.

### ప్రాజెక్టులు పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు.

### రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

### జోగులాంబ గద్వాల జిల్లాలో రూ. 339 కోట్ల నిధులతో హామ్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.

### పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర ప్రజాప్రతినిధులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం):**

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం ధరూర్ మండల కేంద్రంలో జోగులాంబ జిల్లా వ్యాప్తంగా వివిధ రహదారుల విస్తరణ, మరమ్మత్తుల నిర్మాణానికి రూ.339.39 కోట్ల నిధులతో చేపట్టిన హామ్ రోడ్ల పనులకు మంత్రి ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సమీపంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాక 3.18 కోట్ల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నమన్నారు. గృహ జ్యోతి పథకంతో నెలకు అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారికి పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. మహిళలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంతో మహిళా సంఘాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 25 వేల కోట్లకు పైగా నిధులను మంజూరు చేయడం గర్వకారణమన్నారు. గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచడం ద్వారా కరువు పరిస్థితుల్లోనూ తాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించడం జరుగుతుందన్నారు. గట్టు ఎత్తిపోతల పథకాన్ని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. మహిళా, రైతు, యువజన సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రోడ్లకు మహర్దశ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం హామ్ రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసిందన్నారు. గతంలోనూ మంత్రి జూపల్లి సహకారంతో గద్వాల నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ రహదారుల నిర్మాణానికి రూ .40 కోట్ల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లాలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. గద్వాల నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఇటీవల ముఖ్యమంత్రి గుడ్డెందొడ్డి రిజర్వాయర్ ను సందర్శించి దాని సామర్థ్యాన్ని 15 టిఎంసిలకు పెంచేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అంతకుముందు ధరూర్ కు చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, వాల్మీకి బోయ కార్పోరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, డిఈ భాస్కర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల కాంగ్రెస్‌లో మరోసారి బహిర్గతమైన వర్గపోరు

### మంత్రి పర్యటనలో చెలరేగిన వివాదం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం):**



కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రోడ్డుకెక్కాయి. సోమవారం ధరూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రుల అధికారిక పర్యటన సందర్భంగా నేతల మధ్య వివాదం చోటుచేసుకుంది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించిన అధికారిక శిలాఫలకంపై ఎ+సూ+ణజఖీూ చైర్‌పర్సన్ సరిత పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం పదవిలో ఉన్న తమకు కనీస గౌరవం ఇవ్వకుండా, ఉద్దేశపూర్వకంగానే పేరును పెట్టడంలేదని ఆమె వర్గీయులు ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రోడ్డుకెక్కాయి. సోమవారం ధరూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారిక పర్యటన పురస్కరించుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించిన అధికారిక శిలాఫలకంపై ఎ+సూ+ణజఖీూ చైర్‌పర్సన్ సరిత పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం పదవిలో ఉన్న తమకు కనీస గౌరవం ఇవ్వకుండా, ఉద్దేశపూర్వకంగానే పేరును మినహాయించారని సరిత అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, స్థానిక నాయకులు ప్రోటోకాల్‌ను పూర్తిగా పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆమె కార్యక్రమాన్ని మధ్యలోనే బహిష్కరించి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఇటీవల ర్యాలంపాడు అర్ అండ్ అర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఎ+సూ+ణజఖీూ చైర్ పర్సన్ సరిత పేరు లేకపోవడంతో పార్టీలోని కొందరు కావాలనే గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆమె వర్గీయులు ఆరోపిస్తున్నారు. మంత్రి పర్యటన వేళ కాంగ్రెస్ పార్టీలోని ఈ వర్గపోరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగ అధికారిక కార్యక్రమాలల్లో నామినేటెడ్ చైర్మన్ ల పేర్లు శిలాఫలకపై పెట్టకూడదని జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. కార్యక్రమం అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు సరిత తిరుపతయ్య నివాసానికి వెళ్లి ఆమెతో మాట్లాడినట్లు సమాచారం.

# ఉపముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు


**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం)**



ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 14న వివిధ విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం సమీపంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ గురించి స్థానిక బూత్ లెవెల్ అధికారులతో మాట్లాడారు. గ్రామంలోని యువత, బిఎల్ఎలు, వాలంటీర్ల సహకారం తీసుకొని ఎన్నుమరేషన్ ఫారాలను పూరించాలన్నారు. ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ ఝాన్సీ రాణి, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, గ్రామ సర్పంచ్ భగవంతు, విద్యుత్ శాఖ అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ వి ఓ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించండి, కనీస వేతనం 26000 ఇవ్వాలి.సి ఐ టి యు డిమాండ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 13(నమస్తే ఉదయం)**




ఐకెపి వివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి,కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ,వీవీ నరసింహ డిమాండ్ చేశారు.తెలంగాణ ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఐకెపి వివోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని విమర్శించారు. ఐకెపి వివోఏలకు నెలకు 20వేల రూపాయల వేతనం ఇస్తామని, అదనపు పని భారాలను తగ్గిస్తామని,గ్రామ సంఘాలకు ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పిస్తామని వంటి అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేసిన దశల వారి ఆందోళన పోరాటాల వల్ల ప్రభుత్వం,సెర్ప్ సీఈవో లు సైతం అదనపు పని భారాలు తగ్గిస్తామని, గ్రేడింగ్ పోకుండా చూస్తామని, వి ఓ ఏ లపై వేధింపులు అరికడతామని హామీ ఇచ్చారని,కానీ ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, జీవోలు సవరించి కొత్త కొత్త యాప్ ల ద్వారా పని భారాన్ని పెంచుతున్నారని విమర్శించారు. వి ఓ ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం 26 000, ఇతర హామీల అమలు కు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నిరవధిక పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకేపీ వి ఓ ఏ సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మప్ప, మండల కార్యదర్శి బిసమ్మ, వి ఓ ఏ లు తులసి, కళావతమ్మ రేణుక, సౌమ్య, లక్ష్మన్న, తిమ్మప్ప, సుధాకర్ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ధన్యవాదాలతో సంఘాల తిమ్మప్ప ఐకేపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం (సి ఐ టి యు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా

# ఉలిగేపల్లిలో హత్య కేసును ఛేదించిన గద్వాల పోలీసులు

### నిందితుడి అరెస్ట్, రిమాండ్ తరలింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 14(నమస్తే ఉదయం)**

ఈనెల 9వ తేదీన మల్దకల్ మండలం ఉల్లిగేపల్లి గ్రామంలో జరిగిన బోయ మహేష్(24) హత్య కేసులో సోమవారం గద్వాల పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల సీఐ టి.శ్రీను తెలిపారు.వివరాలిలా ఉన్నాయిమల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన బోయ మహేష్ (24) ఈనెల 9వ తేదిన గ్రామ శివారులో తమ వ్యవసాయ పొలం వద్ద అనుమానస్పదంగా మృతి చెందాడు. మల్దకల్ పోలీసులు హత్య కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా మహేష్ ఎవరెవరితో కాంటాక్ట్స్, హత్య చేయడానికి గల కారణాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా మహేష్ నేతివానిపల్లి గ్రామానికి చెందిన లలిత అనే యువతి ఇద్దరు ప్రేమించుకుంటున్నారని, మహేష్ తో పెళ్లి చేసేందుకు లలిత కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు. లలితకు పెళ్లి సంబంధాలు వస్తున్న మహేష్ కారణంగా రద్దవుతూ వస్తున్నాయని లలిత అన్న బోయ వీరేష్ భావించాడు. గతంలో పెద్ద అక్క మరొక్కరిని ప్రేమించి పెళ్లి చేసుకుని వెళ్ళిపోవడంతో. వీరేష్ హత్యకు పథకం రచించాడు. ఈ క్రమంలో ఈనెల 9వ తేదిన తెల్లవారుజామున ఉలిగేపల్లిలోని వ్యవసాయ పొలం వద్ద మంచంపై నిద్రిస్తున్న మహేష్ తలపై గొడ్డలితో నరికి చంపి, అక్కడ నుంచి పరారయ్యాడు. అనంతరం నిందితుడు రక్తపు బట్టలను, గొడ్డలిని ర్యాలంపాడు రిజర్వాయర్ లో పడవేసి, అనుమానం రాకుండా అందరితో తిరిగాడు. గద్వాల సీఐ టి.శ్రీను పర్యవేక్షణలో మల్దకల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం గద్వాల రైల్వే స్టేషన్ సమీపంలో మేళచెర్వు చౌరస్తా వద్ద బోయ వీరేష్ ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే ఈ హత్య చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడి నుంచి రెండు మొబైల్స్, హత్యకు వినియోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు సీఐ టీ.శ్రీను తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేధించిన నిందితుడిని పట్టుకున్న గద్వాల సీఐ టి.శ్రీను, మల్దకల్ పోలీస్ సిబ్బంది జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.